జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 29-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 138 పేజీలు: 8 వెల: రూ.7



## ఎప్పుడూ.. మేమేనా..
# ఇంకెవరూ లేరా?

* ఉన్నతాధికారులకు నచ్చితే ఒకలా.. నచ్చకుంటే మరోలా డ్యూటీలు
* బందోబస్తుపై పోలీసుల తలోమాట
* నిబంధనలు అమలు కావడం లేదని విమర్శలు
* దసరాకు విజయవాడ బందోబస్తుకు వెళ్లేదెవరోనన్న చర్చ
* జిల్లా పోలీస్‌బాస్ దృష్టికి తీసుకువెళ్లేందుకు కొందరు నిర్ణయం



**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 28 (వార్త):** పోలీస్ వ్యవస్థలో బందోబస్తు.. ఒక టర్న్ ప్రకారం జరిగే ప్రక్రియ. అయితే శ్రీకాకుళం జిల్లాలో మాత్రం ఇది సక్రమంగా అమలు కావడం లేదు.. ఈవిషయంపై కొందరు పోలీసులు బహిరంగ విమర్శలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రుల పర్యటన, ఎన్నికలు, వినాయక చవితి, దసరా తదితర పండగల సమయంలో జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల నుంచి కానిస్టేబుల్స్, హెడ్‌కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలను బందోబస్తు నిమిత్తం పంపిస్తుంటారు. అయితే పలు పీఎస్‌ల నుంచి ఒక టర్న్ ప్రకారం వెళ్లాల్సివుంటుంది. అయితే సీఐలు, ఎస్ఐలు, జనరల్ కానిస్టేబుళ్లకు అత్యంత దగ్గరగా ఉండే వారిని వదిలేసి, మిగతా వారిని పంపిస్తుంటారన్న విమర్శ ఉంది. ఈ విషయంలో పీఎస్‌లో సిబ్బంది మధ్య వాగ్వాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ విషయం జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకురావడం లేదు. ఒకరిద్దరు ముందుకువచ్చినా.. తప్పును వారి మీద నెట్టేస్తుండడం, స్టేషన్‌లో ఒంటరి చేసేస్తుండడంతో ఇబ్బందులు పడుతూ బందోబస్తుకు వెళుతున్నారు. దీంతో కొందరు పోలీసులు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈనెల 3 నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. విజయవాడలోని కనక దుర్గమ్మ అమ్మవారి దసరా మహోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. అక్కడ బందోబస్తు నిమిత్తం శ్రీకాకుళం జిల్లా నుంచి పోలీసులు తరలివెళ్లనున్నారు. అయితే ఏయే స్టేషన్ల నుంచి ఎవరెవరిని పంపించాలో పేర్లను ఇప్పటికే ఎస్ఐలు జిల్లా పోలీసు కార్యాలయానికి పంపించారట. ఆ పోలీసులకు సైతం ఎస్ఐ సమాచారం ఇచ్చారు. ఎప్పుడూ మేమే వెళ్లాలా? ఇంకెవరూ లేరా? అని కొందరు పోలీసులు ఎస్ఐలపై మండిపడినట్టు తెలిసింది. బందోబస్తు వుందని తెలిసి కొందరు పోలీసులు అనారోగ్యంగా ఉందంటూ.. ఇతరత్రా కారణాలు చూపి సెలవులోకి వెళ్లినట్టు భోగట్టా. ఇకనైనా జిల్లా పోలీస్ బాస్ స్పందించి బందోబస్తు డ్యూటీ ఒక టర్న్ ప్రకారం జరిగేలా చూడాల్సివుంది.

## స్వచ్ఛ సంకల్పంతో.. ఒకరిద్దరు మారినా..
# లక్ష్యం నెరవేరినట్టే!



* యువత.. మత్తుకు బానిసలు కావద్దు * మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి * వాటిని అరికట్టడంలో భాగస్వాములుకండి * అరెస్టులు చేస్తే మార్పు రాదు.. చైతన్యపరిస్తే మార్పు సాధ్యం * విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు * ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి * వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో 'స్వచ్ఛ సంకల్పం'

3లో



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## పేద మహిళకు ఆర్థిక సాయం

**మందస, సెప్టెంబరు 28(వార్త):** అంబుగాం గ్రామానికి చెందిన కుప్పిలి తరిణమ్మ ఇటీవల కిందట పాము కాటుకి గురయ్యింది. టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆపరేషన్ కూడా అవసరమయ్యింది. తరిణమ్మ కూలీకి వెళ్తే ఆరోజు ఇల్లు సాగుతుంది. కుటుంబ కష్టాన్ని తెలుసుకున్న శ్రీపవనపుత్ర సేవా సంస్థ సభ్యులు రూ.10వేలు ఆర్ధిక సహాయాన్నిఅందించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు మజ్జి భాస్కరరావు, సభ్యులు ఇంటెనక ఆనందరావు, కొర్నాల ధనుంజాయ్, మజ్జి అనిల్, మజ్జి ప్రవీణ్, రెల్ల ఈశ్వరరావు, గ్రామ పెద్దలు బల్ల మాధవరావు, మజ్జి శివ, మెండ లక్ష్మణరావు, సిందిరి హిరంబు పాల్గొన్నారు.

* జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తాం * లబ్ధిదారులను వైసీపీ మోసం చేసింది *గత ప్రభుత్వ పాలనంతా అవినీతిమయం * ఎమ్మెల్యే గొండు శంకర్ * వాకలవలసలో మన ఇళ్లు- మన గౌరవం

# మార్చి లోగా..
# ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 28(వార్త):**జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు గత ప్రభుత్వం మోసం చేసిందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శనివారం శ్రీకాకుళం రూరల్ మండలం వాకలవలసలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీల్లోని ఇళ్లను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. కాలనీ లోతట్టు ప్రాంతంలో ఉండడంతో ఇటీవల కురిసిన వర్షానికి నీటితో నిండిందన్నారు. సరైన రోడ్లు, తాగునీటి సదుపాయాలు లేవని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేదల ఇంటి కలను నెరవేర్చేందుకు ఇళ్లను మంజూరు చేస్తే అది గత ప్రభుత్వం మంజూరు చేసినట్టుగా చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక రూపాయి మాత్రమే ఇళ్ల నిర్మాణానికి మంజూరు చేసిందని వివరించారు. దీంతో కాలనీల్లో కనీస వసతులు కూడా కల్పించకుండా గత మోసకారి ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా దగా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలనీలను పరిశీలించి ప్రజలకు భరోసా కల్పించాలని ఎమ్మెల్యేలకు సూచించారని వివరించారు. మార్చిలోగా ఇళ్ల బిల్లులను పూర్తిస్థాయిలో చెల్లిస్తామన్నారు. 2014- 19 మధ్య కాలంలో ఎన్‌టీఆర్ హౌసింగ్ స్కీం పేరుతో తాము ఇళ్లను మంజూరు చేస్తే 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం దానిని జగనన్న కాలనీలుగా పేరు మార్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందజేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందించినట్టుగా చెప్పుకొని ఐదేళ్లు గత పాలకులు పబ్బం గడిపిందన్నారు. అయితే పేదల కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన ఇళ్లు - మన గౌరవం పేరిట జగనన్న కాలనీల్లో అసంపూర్తిగా నిలిచిన ఇళ్లను పూర్తి చేసుకునేందుకు లబ్ధిదారులకు బిల్లులు చెల్లించేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఆయా కాలనీల్లో మెరుగైన సౌకర్యాలు అందజేయడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలన అంతా అవినీతిమయమని, చివరకు ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని కూడా వదలలేదని విమర్శించారు. కల్తీ నెయ్యిని కిలో 350కే కొనుగోలు చేసి లడ్డూల్లో వినియోగించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు గత ముఖ్యమంత్రి వద్దకు వెళితే ఆ ఇళ్లు చంద్రబాబు మంజూరు చేశారని ఆయన వద్దకే వెళ్లాలని చెప్పారని గుర్తు చేశారు. తాము మాత్రం ఇప్పుడు జగనన్న కాలనీ ల్లోని ఇళ్లను కూడా నిర్మించేందుకు సిద్ధమయ్యామని వివరించారు. ఇది చంద్ర బాబుకు, గత ముఖ్యమంత్రికి మధ్య తేడా అని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత వివేకానంద

స్వామి వివేకానందుడు మన దేశానికి మాత్రమే కాదు, యావత్ ప్రపంచ యువతకు స్ఫూర్తి దాతగా నిలిచారని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శనివారం శ్రీకాకుళం రూరల్ మండలం మునసబుపేటలో ఉన్న గురజాడ గాయిత్రీ కళాశాలలో యువజన సర్వీసుల శాఖ, సెట్‌శ్రీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతీయ సంస్కృతిని, యువశక్తిని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానందుడు యువతరానికి రోల్ మోడల్ అని అన్నారు. జనవరి 12న వివేకానందుని జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజనోత్సవాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించడం అభినందనీమని తెలిపారు. జిల్లాస్థాయి యువజనో త్సవాల్లో విద్యార్థులు బాగా రాణించి జాతీయస్థాయి యువజనోత్సవాలకు అర్హత సాధించి జిల్లా కీర్తిని చాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకత, నైపుణ్యాన్ని వెలికితీసేందుకు యువజనోత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలను చాటేందుకు ఈ యువజనోత్సవాలు ఉపయోగపడతాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహూ తులను అలరించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి, ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్ఈఆర్, సెట్‌శ్రీ సిఇఓ ప్రసాద రావు, జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, డిఎస్డిఓ శ్రీధర్, జిల్లా ఉపాది కల్పనాధికారి సుధా, కళాశాల యాజమాన్యం, ఎన్జిఓస్ వివిధ కళాశాలల నుంచి వచ్చిన యువతి యువకుల ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యం

మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోందని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఫాజుల్‌బాగ్‌పేటలో ఉన్న పోషణ అభిమాన్ మాసోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి శాసనసభ్యులు గొండు శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారం నుంచి చివరి వారం వరకు కార్యక్రమం కొనసాగిస్తోందన్నారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు కూడా ఉపాధ్యాయులతో సమానమేనని చెప్పారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారికి ఎంతో గౌరవం ఉంటుందని, అంగన్‌వాడీ టీచర్లు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.




# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు




**పలాస, సెప్టెంబర్ 28 (వార్త):** బ్రాహ్మణతర్లా హైస్కూల్లో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం వక్తలు ప్రసం గిస్తూ.. ఉరి కొయ్యనే ఊయలలా ఊగిన ఉద్యమ సింహం, బ్రిటిష్ వారినే బెంబే లెత్తించిన బెబ్బులి పులి, భారతీయ యువతలో విప్లవ జ్వాల రగిలించిన నిప్పు కణిక అని తెలిపారు. యువతకు స్ఫూర్తిప్రదాత అని తెలిపారు. భారత దేశ స్వాతంత్ర్య సాధనలో అతి చిన్న వయసులోనే సమిధగా మారిన అసలు సిసలైన దేశభక్తుడన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు అప్పన్న మధుబాబు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోరు వాసు దేవరావు, గోరు విజయలక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది రమేష్, కొయ్యల శ్రీని వాసరావు, పద్మ లోచ నం, జనార్ధనరావు, పద్మ, చంద్రశేఖర్, శివ ప్రసాద్, ఈశ్వ రరావు, యామిని, కిషోర్, జ్యోతమ్మ, అరుణకుమారి, కృష్ణవేణి, చిన్నారావు, లక్ష్మిబాయ్, విష్ణా చారి, కోటేశ్వరరావు, రవితేజ, తులసిరాణి పాల్గొన్నారు.



### జలకలింగపురంలో...

**మెళియాపుట్టి:** జలకలింగపురంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు జనసేన పార్టీ మండల నాయకులు దుక్క బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్య క్రమంలో మెళియాపుట్టి మండల బీజేపీ అధ్యక్షుడు నక్క వెంకటరావు, జనసేన పార్టీ నాయకులు రాన జనార్దన్ రావు, పోలాకి మురళీకృష్ణ, దుక్క ధనుంజయ రావు, సోనాపురం మహేష్, బలుసూరి చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ స్థాయి పోటీలకు పలాస విద్యార్థిని



**పలాస, సెప్టెంబర్ 28(వార్త):** జమ్మూ కాశ్మీరులో ఈనెల 30 నుండి అక్టోబర్ 4 వరకు జరుగు 36వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల టెన్నికాయిట్ పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న పొందర శ్రావని పాత్రో ఎంపికైంది. ఆమెను జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.వి.జోగారావు, అధ్యక్షులు సంతోష్ కుమార్ మల్లా, పాఠశాల ప్రధనోపాధ్యాయులు డి.దశరధి, తమ్మి నాన చిట్టిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య, శంకరరావు, శ్రీనివాసరావులు అభినందించారు.

## వైభవంగా ఆదిత్యుని కల్యాణం

**అరసవల్లి, సెప్టెంబరు 28 (వార్త):** ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి కల్యాణాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో ఉదయం 8గంటలకు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి కళ్యాణం చేపట్టారు. ఆలయ ఈవో వై.భద్రాజి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన పెంచుకోండి



**పోలాకి, సెప్టెంబరు 28 (వార్త):** సైబర్ నేరాల నియంత్రణ పట్ల ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఎస్సై జి.రంజిత్ అన్నారు. శనివారం పోలాకి మండలం గంగివలస వద్ద ఉన్న కేజీబీవీ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ సెల్‌ఫోన్ వాడకం పట్ల కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. సైబర్ నేరాలు ఫోన్ల ద్వారా మాత్రమే జరుగుతుంటాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ శారద పాల్గొన్నారు.



### జిల్లాలో రికార్డు స్థాయిలో

## బీజేపీ సభ్యత్వ నమోదు

* అక్టోబరు 1 నుంచి 15 వరకూ రెండో విడత
* బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు

**శ్రీకాకుళం, సెప్టెంబరు 28(వార్త):** రికార్డు స్థాయిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శ్రీకాకుళం జిల్లాలో జరుగుతోందని బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలోని స్మార్ట్ రిలయన్స్ బజార్ వద్ద బీజేపీ సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఔత్సాహికులు, ప్రధాని మోదీ అభిమానులు స్వచ్ఛందంగా వచ్చి సాధారణ సభ్యత్వ నమోదు చేసుకున్నారు. రెండవ విడత అక్టోబర్ 1వ తేదీ నుండి 15 వరకు ఉంటుందన్నారు. పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమాన్ని మొదటి విడత మాదిరిగా విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి గుజ్జల రాజు వెంకట్, ప్రవీణ్, సాయి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించండి

* ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వాలి
* విద్యార్థులకు చదువుతో పాటు రక్షణ కూడా అవసరం
* ప్రధానోపాధ్యాయుల సమీక్షలో ఆర్జేడి విజయ భాస్కర్

**శ్రీకాకుళం,సెప్టెంబర్28 (వార్త):** విద్యా బోధనలతో సంతృప్తి పరచాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జోన్-1 బి. విజయ భాస్కర్ స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళా వేదికలో ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగం చేస్తున్నప్పుడే ఓపికతో పని చేయాలని, కష్టమని మానేయకుండా వృత్తిని ఆస్వాదించాలని సూచించారు. కష్టనష్టా లను ఎదుర్కొని సమస్యలను అధిగమించాలని చెప్పారు. పాఠశాలలో చురుకుగా ఉంటే ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. స్కూల్ దగ్గర పరిసరాలను పరి శుభ్రంగా ఉండే విధంగా చూడాలని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు వారి రక్షణ కూడా ఉపాధ్యాయులదే బాధ్యతన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులను మన బిడ్డలుగా భావించాలని సూచించారు. విద్యా బోధనలతో పాటు పిల్లల రక్షణ కూడా ఉపాధ్యాయులదే బాధ్యతన్నారు. డీఈవో తిరుమల చైతన్య మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులు పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాల న్నారు. ప్రైవేటు పాఠశాలలు కూడా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఉపాధ్యా యులు అటెండెన్స్, విద్యార్థులు అటెండెన్స్, సమయ పాలన పాటించాలని చెప్పారు. విద్యా క్యాలెండర్, స్వర్ణాంధ్ర పోటీలు, స్వర్ణాంధ్ర సర్వే, స్వర్ణాంధ్ర సంగ్రహం తయారీ, పాఠశాల భద్రత, మధ్యాహ్న భోజనం, పాఠశాల ప్రొఫైల్స్, పని సర్దుబాటు, స్కూల్ కాంప్లెక్స్‌ల రీఆర్గనైజేషన్, పిఎంశ్రీ పాఠశాలు, పిఎం జన్మాన్ వసతి గృహాలు, ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు, నవోదయ ప్రవేశం, తది తర అంశాలపై ఆయన వివరించారు. అసిస్టెంట్ కమిషనర్ లియాఖత్ అలీఖాన్ భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎలా ఉంటుందనే (స్వర్ణాంధ్ర) అంశాలపై వివరించారు. డిప్యూటీ డిఇఓ విజయ కుమారి, విలియమ్స్ మాట్లాడుతూ పాఠ శాలలో విద్యార్థులు పట్ల ఉపాధ్యాయులు పాటించాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఈఓలు ఆర్.విజయ కుమారి, పి.విలియమ్స్, అసి స్టెంట్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ లియాఖత్ అలీఖాన్, ఎస్ ఎస్ఈ ఈఈ డివిఎన్ మూర్తి, ఎంఈఓలు, జిల్లాలోని పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఎస్ఎస్ఎ సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.




# స్వచ్ఛ సంకల్పంతో.. ఒకరిద్దరు మారినా..

# లక్ష్యం నెరవేరినట్టే!






* యువత.. మత్తుకు బానిసలు కావద్దు
* మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి
* వాటిని అరికట్టడంలో భాగస్వాములుకండి
* అరెస్టులు చేస్తే మార్పు రాదు.. చైతన్యపరిస్తే మార్పు సాధ్యం
* విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు
* ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి
* వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో 'స్వచ్ఛ సంకల్పం'

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు28 (వార్త):** స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంతో ఒకరిద్దరు మారినా.. లక్ష్యం నెరవేరినట్టే ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి అన్నారు. గంజాయి, ధూమపానం, మద్యపానం వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా అరికట్టుటలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు. శనివారం ఎచ్చెర్ల వెంకటేశ్వర ఇంజినీరింగ్ విద్యా సంస్థలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై 'స్వచ్ఛ సంకల్పం' అనే యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్పీ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కాలంలో యువత సానుకూలమైన అంశం కన్న ప్రతికూల ఫలితాలకు ఎక్కువగా ఆకర్షించబడుతున్నారన్నారు. సత్ఫలితాలు కన్నా చెడు ఫలితాలు ఎక్కువగా ఉత్పన్నం అవుతున్నాయని యువత గుర్తించాలని సూచించారు. భారతదేశంలో అత్యధికంగా యువత డ్రగ్స్ వాడకంలో ఎక్కువగా బానిసలు అవుతున్నారని పేర్కొన్నారు. మనదేశంలో చూసేసరికి 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసులో ఉన్న యువత 15 శాతం మంది మత్తుకు బానిసలవుతున్నారని తెలిపారు. మనదేశంలో యుక్త వయసు కలిగిన వారు ఎక్కువగా కలిగి ఉండటం చేత ప్రపంచ దేశాలు మన దేశంలో అనేక పరిశ్రమలు, కంపెనీలు పెట్టడానికి వారు మొగ్గు చూపుతున్నారని ఫలితంగా ఆర్థిక అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. కళాశాలలో చదువుకున్న సమయంలో రకరకాల కారణాలు చేత సరదాలకు మాదకద్రవ్యాల వినియోగానికి అలవాటు పడి క్రమేపి డ్రగ్స్ కు బానిసై కోలుకోలేని స్థితికి తీసుకు వెళుతుందన్నారు. డ్రగ్స్ వాడకం విద్యార్థి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. ఒక వ్యక్తి మత్తుకు బానిసైతే అతనితో పాటు అతనికి సంబంధించి కుటుంబ వ్యక్తులు కూడా ఆర్థికంగా నష్టపోతారన్నారు. డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తులను గుర్తించి డి అడిక్షన్ కేంద్రాలకు పంపించి మత్తు వాడకం నిరోధానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. సాధారణంగా 75 శాతం కళాశాలలు పరిసర ప్రాంతాల్లోనూ, 25 శాతం నది ఒడ్డున పరీవాహక ప్రాంతాల్లో గంజాయి వాడకం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు క్రయ విక్రయాలు, వినియోగం చేసిన వారిపై కేసులు కట్టి అరెస్టులు చేస్తే వ్యవస్థలో మార్పులు రావన్నారు. చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులను గుర్తించి వారిని చైతన్యపరిచేలా తోటి విద్యార్థులు చర్యలు తీసుకుంటేనే కళాశాలలో మాదక ద్రవ్యాలు వినియోగం అనేది కొంతవరకు నివారించవచ్చని వెల్లడించారు. విద్యార్థి దశలో నేర ప్రవృత్తి వైపు వెళ్లి ఏదో ఒక కేసులో అరెస్టు అయినట్లయితే ఆ విద్యార్థి జీవితం నాశనం అవుతుందని భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు కోల్పోతారన్నారు. చదువుకున్న వయస్సులో ఉన్నప్పుడు నిర్దేశించుకున్న లక్ష్యం వైపు అడుగులు వేసి, నైపుణ్య స్కిల్స్ పెంపొందించుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. మాదకద్రవ్యాలు వినియోగం వల్ల అనేక దుష్ప్రభావాలు కలుగుతాయని, మానసిక పరిపక్వత్వాన్ని కోల్పోయి స్వీయ నియంత్రణ కోల్పోతారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ వాడకం ఒక తరంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అటువంటి మత్తు పదార్థాల వినియోగం, రవాణా నియంత్రించాలంటే యువత సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తే నియంత్రించగలమని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ప్రతి కాలేజీలోనూ యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించి మత్తు పదార్థాలు సంబంధించిన సమాచారాన్ని అందించాలని, వారి వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లా పోలీసు శాఖ చేపట్టిన స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం ద్వారా ఏ ఒక్క ఇద్దరులో మార్పు వస్తే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని ఎస్పీ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనని తరచూ పరిశీలిస్తుండాలన్నారు. విద్యా సంస్థ డైరక్టర్ డా.బి.శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోజురోజుకి డ్రగ్స్ కేసులు అధిక మొత్తంలో నమోదవుతున్నాయన్నారు. మాదక ద్రవ్యాలు పూర్తి స్థాయిలో అరికట్టాలంటే యువత సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర విద్యా సంస్థ రూపొందించిన యాంటీ డ్రగ్ ఆవేర్నెస్ గోడ పత్రికను ఎస్పీ , ఇతర అధికారులు, విద్యాసంస్థ ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎస్పీ శ్రీనివాసరావు, శ్రీ వెంకటేశ్వర విద్యా సంస్థ డైరెక్టర్లు రఘు కార్తీక్, డా.బి.శ్రీరామమూర్తి, ఐ.కిషోర్, డీఎస్పీ వివేకానంద్, సీఐలు అవతారం, పైడిపు నాయుడు, స్వామి నాయుడు, ఎస్ఐలు సందీప్, మధుసూధనరావు, చిరంజీవి, లక్ష్మి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**జలుమూరు, సెప్టెంబరు 28 (వార్త):** జలుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 సందర్భంగా వీటిని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం వకృత్వ పోటీలు కూడా చేపడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. వీరిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.



# చంద్రబాబుకు బుద్ధి ప్రసాదించండి

- పరిపాలనలో విఫలమైనందుకే లడ్డుపై అసత్య ప్రచారం
- సిట్ తో దర్యాప్తు నిర్వహించాలి
- టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జీ పేరాడ తిలక్
- వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక హెూమం





**టెక్కలి, సెప్టెంబర్ 28 (వార్త):** తిరుమల లడ్డు వ్యవహారంపై చంద్రబాబు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని, చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని టెక్కలి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. ఈ మేరకు స్థానిక శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పేరాడ తిలక్ భార్య భార్గవితో కలసి ప్రత్యేక పూజలు హెూమాన్ని నిర్వహించారు. ఇటీవల గత కొద్ది రోజులుగా జరుగుతున్న తిరుమల లడ్డు వ్యవహారంపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకే ఈ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆలయ పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం పేరాడ తిలక్ కూటమి ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ స్వార్ధం కోసం కలియుగ దైవం, ప్రపంచంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయం, లడ్డు ప్రసాదం, డిక్లరేషన్ పేరుతో జగన్మోహన్ రెడ్డిపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని తిలక్ మండిపడ్డారు. లడ్డు వివాదం పేరుతో దేశంలో ఉండే మతాల మధ్య కులాల మధ్య రాజకీయ లబ్ధి కోసమే చిచ్చులు పెట్టి రెచ్చగొట్టి మత విధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన ఇతర పార్టీలు కూడా దుర్మార్గపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు వత్తాసు పలకడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా తిరుమల లడ్డు వ్యవహారంపై దుష్ప్రచారం ఆపి తిరుమల దేవస్థానం ప్రతిష్టను కాపాడవలసిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీ పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## లడ్డు ప్రసాదంపై అసత్య ప్రచారం తగదు

### మాజీ మంత్రి అప్పలరాజు



**పలాస, సెప్టెంబర్, 28 (వార్త):** వెంకటేస్వరస్వామి లడ్డు ప్రసాదంపై అసత్య ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. శనివారం పలాసలోని ఉల్లాసపేటలోగల వెంకటేస్వార స్వామి ఆలయ లో నియోజక వర్గ నాయకులతో కలిసి మంత్రి అప్పలరాజు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసమే చంద్రబాబు డ్రామాలాడుతున్నారన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఆయకు మంచ బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వేంకటేశ్వరస్వామిని కోరుతున్నామన్నారు. తిరుమల వచ్చిన నాలుగు ట్యాంకర్లలో కల్తీ నెయ్యి ఉందనే విషయం అసలు ఎలా బయటపడింది, టీటీడీ ల్యాబ్స్ లో టెస్ట్ చేసిన అనంతరమే అది కల్తీ నెయ్యి అన్న విషయం బయటకు వచ్చింది, చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అసలు టీటీడీలో ల్యాబ్స్ లేవని చెప్పడం గమనార్హం, ఎన్ఏబిఎల్ ఎక్రిడిటేడ్ ల్యాబ్స్‌లో క్వాలిటీ కంట్రోల్ టెస్ట్ సర్టిఫైడ్ అయిన తరువాతే ఆ నెయ్యిని తిరుమలకు పంపించడం జరుగుతుందని అన్నారు. టీటీడీ ల్యాబ్స్ లో టెస్ట్ చేసిన తర్వాత మాత్రమే ఆ నెయ్యిని ప్రసాదానికి వాడుతారని, తిరుమలలో స్ట్రింజెంట్ క్వాలిటీ చెక్ మెజర్స్ ఉన్నాయన్నారు. ఈవో శ్యామల రావు మాట్లాడుతూ కూడా అదే విషయాన్ని స్పష్టం చేశారని గుర్తు చేసారు. ఈ కల్తీ నెయ్యిని ప్రసాదానికి వినియోగించలేదన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల వస్తానంటే చంద్రబాబు భయపడ్డారని సెక్షన్ 30 అమలులో ఉన్నందున ఎవరు రాకూడదని వైసీపీ నాయకులకు శ్రేణులకు నోటీసులు జారీ చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.





## లడ్డులో కల్తీ జరిగిందని చేసిన ఆరోపణలు నిరూపించాలి

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**హిరమండలం, సెప్టెంబరు 28 (వార్త):** తిరుమల ప్రసాదం లడ్డులో కల్తీ జరిగినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు నిరూపించాలని పాతపట్నం నియోజకవర్గ మాజి శాసనసభ్యులు రెడ్డి శాంతి అన్నారు. శనివారం పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమాన్ని పాతపట్నం నియోజకవర్గంలో ఎల్ఎన్‌పేట,హిరమండలం మండలాల్లో కలియుగ వేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో హిరమండలం మేజర్‌పంచాయతీ సుభలాయ్ మెట్ట మీద వెలసి ఉన్న వెంకటేశ్వర స్వామికి మాజి ఎంఎల్‌ఏ శాంతి వైసీపి నాయకులతో కలసి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలియుగ దైవంగా కోట్లాది మంది భక్తుల నీరాజనాలు అందుకుంటున్న తిరమలేశుని లడ్డు కల్తీ జరిగిందంటూ సరికొత్త నాటకానికి తెరలేపారని, చేసిన ఆరోపణలు నిరూపించాలని శాంతి సవాల్ విసిరారు. వంద రోజుల కూటమి ప్రభుత్వ అసమర్ధపాలనను, ప్రజానీకం నుంచి అప్పుడే తిరుగుబాటు మొదలైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి నీచమైన ఆరోపణలకు చంద్రబాబు ఒడిగట్టారన్నారు. జగన్మోహన్ రెడ్డి తిరుమలకు రావాలంటే డిక్లరేషన్ కావాలని నోటీసులు ఇవ్వటం ఎంత వరకు సమంజసమన్నారు. కోట్లాదిమంది పవిత్రంగా చూస్తున్న తిరుమల లడ్డు కల్తీ నాటకాన్ని చంద్రబాబు తెరపైకి తీసుకువచ్చారన్నారు. ఈమెతో పాటు మండల వైసీపి అధ్యక్షుడు మీసాల వెంకటరామకృష్ణ, మాజి పిఎసిఎస్ అధ్యక్షుడు అంధవరపు వెంకటసురేష్, హిరమండలం మేజర్ పంచాయతీ సర్పంచ్ దేవుదల సుందరమ్మ, వైసీపి నాయకులు నక్క ఆనందరావు, వంగపల్లి చిన్నారావు, లోలుగు లక్ష్మణరావు, అల్లు కృష్ణారావు, లుకలాపు ప్రసాద్, వెలమల బాలరాజు, గొర్లె మోహనరావు ఉన్నారు.

## నరసన్నపేట ఏఎస్ఐకి ఎస్ఐగా పదోన్నతి

**నరసన్నపేట, సెప్టెంబరు 28 (వార్త):** నరసన్నపేట పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న షేక్ మస్తాన్కు శుక్రవారం ఎస్సైగా పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయనకు మన్యం జిల్లాకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక సీఐ జె. శ్రీనివాసరావు, ఎస్సై సీహెచ్ దుర్గాప్రసాద్లో పాటు స్థానిక సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

**నరసన్నపేట, సెప్టెంబరు 28 (వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయంలో 'మన ఇల్లు మన గౌరవం' కార్యక్రమాన్ని ఈవో ద్రాక్షాయిని ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా ఇల్లు నిర్మాణాలు చేయాలని సూచించారు. వచ్చే ఏడాది మార్చిలోగా ఇల్లు నిర్మాణాలు చేయకపోతే ఆపివేయడం జరుగుతుందని అవగాహన కల్పించారు.

## కళ్లపైన ప్రత్యేక శ్రద్ధ అవసరం



**నరసన్నపేట, సెప్టెంబరు 28 (వార్త):** సత్యవరం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు శనివారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని కంటి వైద్య నిపుణులు డా.విబీజీ రోజా తెలిపారు. 240 మంది విద్యార్థులను పరీక్షించి 16 మందికి కళ్లద్దాలకు సిఫార్సు చేశామన్నారు. అవసరమగు వారికి ఉచిత మందులు పంపిణీ చేశామన్నారు. చిన్నప్పటినుండే ప్రతి ఒక్కరూ కళ్ళ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల గుర్తింపు

**నరసన్నపేట, సెప్టెంబరు 28 (వార్త):**యారబాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉదయం ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించడానికి ఐఈడీ టీచర్లు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రత్యేక అవసరాల పిల్లల వివరాలు సేకరించి సరైన నివేదికలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు, సీఆర్ఎంటీ పెద్దవాడు, ఐఈఆర్టీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళాసీ కాలనీలో కొళాయిలు ఏర్పాటు

**నరసన్నపేట, సెప్టెంబరు 28 (వార్త):** పట్టణంలోని కళాసి కాలనీలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని స్థానిక మహిళలు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, వార్డు మెంబర్ గొలివి రామారావు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఆయన రెండు తాగునీటి కొళాయిలను ఏర్పాటు చేయాలని నరసన్నపేట ఈవో ద్రాక్షాయినికి ఆదేశాలు జారీ చేశారు. ఈవో శనివారం పంచాయితీ సిబ్బందిని పంపించి రెండు కొళాయిలను ఏర్పాటు చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం



**పోలాకి, సెప్టెంబరు 28 (వార్త):** వాతావరణంలో వస్తున్న మార్పులతో సీజనల్ వ్యాధులు వృద్ధి చెందుతున్నాయని వీటిపట్ల గ్రామస్థులు అవగాహన పెంచుకోవాలని పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ శేఖర్ తెలిపారు. శనివారం జరిగిన వైద్య శిబిరంలో మాజీ ఎంపీటీసీ ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈక్రమంలో జ్వర పీడితులకు వ్యాధి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. సుమారు 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని ఎంపీ హెచ్ ఏ రామకృష్ణ తెలిపారు.

## భవిష్యత్‌లో మరెన్నో పథకాలు

**సారవకోట, సెప్టెంబరు 28 (వార్త):** మదనాపురంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ కోనారి సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు చేపట్టామని తెలిపారు. గడచిన వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని గ్రామస్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలను నిరుపేదలకు అందిస్తామన్నారు.



## కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం

**హిరమండలం, సెప్టెంబరు 28 (వార్త):** పింద్రువాడ గ్రామానికి చెందిన కింజరాపు శంకర్ మూత్ర పిండ వ్యాధితో బాధపడుతుండటంతో కొత్తూరు మండలం భగత్‌సింగ్ ట్రస్టు సభ్యులు స్పందించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు భగత్ సింగ్ ట్రస్టు సభ్యులు శనివారం పింద్రువాడ గ్రామం వెళ్లి వ్యాధిగ్రస్తుడి కుటుంబానికి రూ.20వేలు ఆర్థికసహాయాన్ని వైద్యాధికారి రాజేష్ చేతుల మీదుగా అందించారు. సభ్యులు మాట్లాడుతూ భగత్‌సింగ్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం అందజేసిన భగత్‌సింగ్ ట్రస్టువారికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఒడియా ఐటిడీఏ పాఠశాలలో తెలుగు సీఆర్టీలను తొలగించండి



**సోంపేట,సెప్టెంబర్ 28 (వార్త):** ఒడియా గిరిజన పిల్లల కోసం ఐటిడీఎ పరిధిలో నడుస్తున్న ఒడియా మాధ్యమం పాఠశాలల్లో తెలుగు సీఆర్టీలను తొలగించి, ఒడియా సీఆర్టీలను నియమించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌ను ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాఢీ, ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర పాఢీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి లు శనివారం వినతి పత్రం అందించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బుడారిసింగి పంచాయతీ సర్పంచ్ సురేష్ పాణిగ్రాహి, మాల గోవిందపురం సర్పంచ్ హరిశంకర్, ఒడియా కళాకర్ సంఘం అధ్యక్షుడు డా.తిరుపతి సాహు, చిన్నకోష్ఠ సర్పంచ్ జోగీ, గోవింద బేహెరా, జలంధ్ర సాహు, బ్రహ్మానంద ఉత్తరాల, త్రిలోచన పొలాయి ఉన్నారు.



## వంగరలో ఇది మంచి ప్రభుత్వం

**వంగర, సెప్టెంబర్28 (వార్త):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నేతలు 'ఇది మంచి ప్రభుత్వం' అనే కార్యక్రమాన్ని శనివారం వంగర గ్రామంలో టీడీపీ రాజాం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మజ్జి గణపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి నేతలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెవర సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

## వనిత మండలానికి రూ.1.27 కోట్ల నిధులు

**పోలాకి, సెప్టెంబరు 28 (వార్త):** వనిత మండల గ్రామ రహదారి అభివృద్ధికి చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. శనివారం ఉదయం మబగాం గ్రామంలో ఆయన మాట్లాడారు. మబగాం నుంచి వనిత మండలానికి వెళ్లే రహదారి పూర్తిగా పాడైపోవడంతో దీనిపై దృష్టి పెట్టామన్నారు. సీఎం చంద్రబాబు వద్దకు సమస్యను తీసుకుని వెళ్లగా రూ.1. 27 కోట్ల నిధులు మంజూరు చేశారని స్పష్టం చేశారు.

## నరసన్నపేట మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా కల్పన

**నరసన్నపేట, సెప్టెంబరు 28 (వార్త):** నరసన్నపేట మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా కల్పన ఎన్నికయ్యారు. స్థానిక ఎంఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం కార్య వర్గాన్ని గ్రామ సమాఖ్య ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఉపాధ్యక్షురాలిగా మెండ లక్ష్మి, కోశాధికారిగా సుజాత, కార్యదర్శిగా అరుణకుమారి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే రమణమూర్తి అభినందించారు. సంఘాల బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

## 'సొంత ఇంటితోనే గౌరవం'

**నరసన్నపేట, సెప్టెంబరు 28 (వార్త):** ప్రతి ఒక్క నిరుపేదకు సొంత ఇల్లు ఉన్ననాడే ఆ కుటుంబానికి సమాజంలో గౌరవం దక్కుతుందని లేఅవుట్ స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ తెలిపారు. శనివారం నరసన్నపేట మేజర్ పంచాయితీలోని స్థానిక గాంధీ కళా మండపం వద్ద గృహాలు మంజూరు చేసినా నిర్మించు కోలేని వారిని సమావేశానికి ఆహ్వానించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునేందుకు అన్ని అవకాశాలు ఇస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఈకేవైసీ పూర్తి చేయండి

**నరసన్నపేట, సెప్టెంబరు 28 (వార్త):** ఖరీఫ్ సీజన్లో ఈకేవైసీ ప్రక్రియ కూడా కొనసాగించాలని వ్యవసాయ శాఖ అధికారిని కే. సునీత తెలిపారు. శనివారం నరసన్నపేట మండలం బొరిగివలస రైతు సేవా కేంద్రంలో రైతులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పంట నమోదు అయిన తర్వాత ఈకేవైసి తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈనెల 30వ తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు.

## ఉద్యోగ భర్తీలో ఆదివాసీలకు న్యాయం చేయండి




**జలుమూరు, సెప్టెంబరు 28 (వార్త):** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఈ నెల 23న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఇందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా రోస్టర్ పద్ధతి ద్వారా భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నుండి విజ్ఞప్తి చేస్తున్నామని వాబయోగి ఒక ప్రకటనలో తెలిపారు బోధన బోధనేతర సిబ్బంది పోస్టులకు సమగ్ర శిక్ష విడుదల చేసిన బోధన సిబ్బంది 50, బోధనేతర సిబ్బంది 97 ఉద్యోగాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పాయింట్ ప్రకారంగా ఆదివాసీలకు ఆరు శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 5వ షెడ్యూల్ ఉన్న ప్రాంతంలో ఏజెన్సీ ఉద్యోగాలకు ఏజెన్సీ ఆదివాసీలకు శత శాతం అమలు చేయాలన్నారు.

## బెల్లం ఊటలు ధ్వంసం



**వంగర, సెప్టెంబర్ 28(వార్త):** రాజులగుమ్మడ గ్రామ పంచాయతీ సమీపాన నాటు సారా తయారీకి సిద్ధం చేసిన సుమారుగా 1500 లీటర్ల బెల్లం ఊటలను గుర్తించి ధ్వంసం చేసినట్లు వంగర ఎస్ఐ షేక్ శంకర్ శనివారం వెల్లడించారు. రాజులగుమ్మడ చుట్టు పక్కల నాటు సారా ఊటలు ఉన్నట్లు సమాచారం మేరకు తమ సిబ్బందితో రాజుల గుమ్మడ గ్రామసమీపాన పరిశీలించి నాటు సారా ఊటలను పట్టుకున్నారు. ఇలాంటివి మండలంలోని ఏ గ్రామంలోనైనా జరిగినట్లు తెలిస్తే గ్రామ సచివాలయల మహిళా పోలీసులు గుర్తించి తెలియజేయాలన్నారు.

# సొంతిల్లు ప్రతి ఒక్కరి కల

*** వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లకు కూడా బిల్లులు చెల్లిస్తాం * పార్టీలకతీతంగా కూటమి పాలన**

*** ఎమ్మెల్యే శిరీషా * భేతాళపురం గ్రామంలో 'మన ఇల్లు మన గౌరవం'**



**మందస, సెప్టెంబరు 28 (వార్త):** సొంతిల్లు ఉండాలని ప్రతి ఒక్కరి కల అని, ఆ కలను సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలం భేతాళపురం గ్రామంలో శనివారం మన ఇల్లు - మన గౌరవం అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఇళ్లకు తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదని, ఆ తప్పును తాము చేయమని చెప్పారు. తాము పార్టీలకతీతంగా పాలన సాగిస్తున్నామని చెప్పారు. 2019-2024 మధ్య మంజూరైన ఇళ్లకు కూడా సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు బిల్లులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు కూడా ఉండడంతో వచ్చే ఏడాది మార్చి 25 నాటికల్లా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకుంటే బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. ఇందుకు అధికారులు, కూటమి నాయకులు సాయపడతారని అన్నారు. ఓ సారి ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యాక పార్టీలు పక్కనబెట్టి.. ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకెళ్తున్నట్టు చెప్పారు. వంద రోజుల్లోనే పలాస నియోజకవర్గంలో రోడ్లు ఏర్పాటు చేసేందుకు రూ. 30 కోట్లు మంజూరైనట్టు వెల్లడించారు. మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని మత్స్యకార గ్రామాల్లో ఫిషింగ్ ప్లాట్ ఫామ్స్ నిర్మించేందుకు రూ. 40.93 లక్షలు నిధులు సాధించినట్టు తెలిపారు. భేతాళపురం గ్రామానికి బీటీ రోడ్డు నిమిత్తం రూ.60 లక్షలు మంజూరయ్యాయని వివరించారు. అలాగే విద్యుత్ లైన్ల పరిధి పెంచేందుకు మరో రూ.3.8 లక్షలు కేటాయించినట్లు వివరించారు. గత ఐదేళ్లు మాయమాటలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేశారే తప్ప గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేక చేతులెత్తేసిన అసమర్థులని గత పాలకునికి చురకలంటించారు. అంతకుముందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వాయలపల్లి తిరుమల రావు, ఐసీడీఎస్ పీఓ కె. వసుంధరాదేవి, టీడీపీ నాయకులు పీరికట్ల విఠల్, భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ల నిర్మాణాలు త్వరితంగా చేపట్టాలి

**హిరమండలం, సెప్టెంబరు 28 (వార్త):** ఇండ్ల స్థలం మంజూరు చేసిన లబ్ధిదారులు త్వరితంగా సంబంధిత స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి బి.రామ్మోహన్ సూచించారు. శనివారం మండలంలో 13 సచివాలయాల పరిధిలో మన ఇల్లు - మన గౌరవం లబ్దిదారుల అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కేటాయించి,ప్రారంభించిన ఇళ్ల లబ్దిదారులు తప్పని సరిగా ఇల్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు.మండలంలో 445 ఇళ్ల స్థలాలకు గాను 375 మంది లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయన్నారు.వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఒ బి.శైలజ,ఇన్‌ఛార్జి తహశీల్దార్ బి.వెంకటరమణ,గృహనిర్మాణశాఖ ఎఈఈ కె.మాధవరావు, సచివాలయ సిబ్బంది, ఇళ్ల లబ్దిదారులు ఉన్నారు


## మండల స్థాయి విజేతలు వీరే





**హిరమండలం, సెప్టెంబరు 28 (వార్త):** స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 కార్యక్రమంలో భాగంగా మండలస్థాయిలో జరిగిన పోటీల్లో హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటారు. శనివారం మండల కేంద్రం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తలగాపు కేశవరావు అధ్యక్షతన న్యాయనిర్ణేతలు పొగిరి మల్లేశ్వరరావు, అసిరేశ్వరరావులు ఆధ్వర్యంలో జరిగాయి.ఈ మేరకు పదో తరగతి విద్యార్థిని మల్లాది హారిక వ్యాసరచనలో ప్రథమ స్థానంలో నిలవగా, తొమ్మిదో తరగతి విద్యార్తిని నల్ల కీర్తన విజేతగా ఎంపికయ్యారు. వీరు ఎంపికపట్ల ఎంఈఒ కె.రాంబాబు, పాఠశాల ఇన్‌చార్జ్ ఆర్.అరుణ, కాంతిరాజు, ఎస్ఎంసి అధ్యక్షులు ఎస్.కళ్యాణి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## రహదారుల్లో జంగిల్ క్లియరెన్స్



**హిరమండలం, సెప్టెంబరు28 (వార్త):** మండలంలో నవతల- శ్రీముఖలింగం రహదారి పరిధిలో గొట్టాబ్యారేజి నుంచి భగరధీపురం వరకు ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ పథకంలో భాగంగా ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించారు. శనివారం మండలంలో గొట్టాబ్యారేజి - భగరధీపురం వరకు రహదారికి ఇరువైపులా మొక్కలు తొలగించారు.ఈ మేరకు తెదేపా నాయకుడు చందక నాగేశ్వరరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గ ఎంఎల్‌ఏ మామిడి గోవిందరావు, ఎంపీపీ తూలుగు మేనక ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టడం జరిగిందన్నారు. దీని వలన రహదారి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జంగిల్ క్లియరెన్స్ చేపట్టడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**వంగర, సెప్టెంబర్ 28(వార్త):** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును సమర్థవంతంగా అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి శంకరరావు డిమాండ్ చేశారు. అక్టోబర్ 1న రాజాంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన, లేబర్ ఆఫీసు వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ వంగర మండలంలోని అరసాడ, నీలయ్య వలస, సంగాం, మగ్గూరు, ఎం.సీతారాంపురం తదితర గ్రామాలలో శనివారం ఆటోద్వారా ఈ గ్రామాల్లో ప్రచారం చేశారు. శంకరరావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న క్లయిములను వెంటనే పరిష్కరించాలని, రిజిస్ట్రేషన్లు, రెన్యువల్ చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 450 కోట్లు నిర్మాణ రంగకార్మికుల తాలూక డబ్బులను దారి మళ్లించిందని విమర్శించారు. ప్రస్తుతం ఉచిత ఇసుక లేక కార్మికులకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణం ఉచిత ఇసుకను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఐలాడా జగన్మోహన్ భవనిర్మాణ కార్మిక సంఘం వంగర మండల నాయకులు ఆదినారాయణ, గౌరు నాయుడు, రామారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ పరీక్షలో హాసిని ప్రతిభ

**కంచిలి, సెప్టెంబర్ 28 (వార్త):** చెక్కుముఖి ప్రతిభా పరీక్షలో 9వ తరగతికి చెందిన సింహాద్రి హాసిని 40 మార్కులకు 38 మార్కులు సాధించింది. సైన్స్ ఉపాధ్యాయులు శంకర్రావు, ధర్మారావు మాట్లాడుతూ సైన్స్ పట్ల భయం విడనాడాలని సందేహాలను నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సోమేశ్వరరావు.. హాసినీకి జ్ఞాపికను అందజేసి ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు జీకే పుస్తకాలను అందజేశారు. పాఠశాల స్థాయిలో జరిగిన ఈ చెక్కుముఖి పరీక్షల్లో హాసిని ప్రథమ స్థానం, భవాని ద్వితీయ స్థానం, శాంతి తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. వీరికి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోజా, రాణి, కాంతారావు, జగన్ , నిరంజన్ ఖడ%శీ%గా, మోహన్, హరికృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ రామారావు పాల్గొన్నారు.

## పాఠశాలలకు రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు



**హిరమండలం, సెప్టెంబరు 28 (వార్త):** విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు చేరుకున్నాయి. శనివారం ఈ మేరకు పాఠ్యపుస్తకాలను పాఠశాలలకు వాహనం ద్వారా తరలించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కె.రాంబాబు మాట్లాడుతూ మండలానికి 8,103 రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు సంబంధిత పాఠశాలలకు తరలించినట్లు ఆయన తెలిపారు. అలాగే లాన్ కేబుల్స్, రోటర్సిమ్ కార్డులు 59 పాఠశాలలకు అందజేయటం జరిగిందని, సిమ్ కార్డులు తక్షణమే ఇన్‌స్టాలేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు.ఈయనతో పాటు ఎంఆర్‌సి సిబ్బంది ఉన్నారు

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గంజాయి తరలిస్తున్న యువకుడు అరెస్ట్



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 28 (వార్త): స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అన్నా కాంటీన్ వద్ద శనివారం 8 కిలోల గంజాయి తరలిస్తున్న ఒడిశా పొలసరనకు చెందిన సింహాచల మహంతి అనే యువకుడుని అరెస్ట్ చేసినట్లు సిఐ మీసాల చిన్నం నాయుడు చెప్పారు. సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూరత్‌నకు తరలిస్తుండగా గంజాయి సెల్ ఫోన్‌తో పాటు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచునున్నట్లు చెప్పారు. సమావేశంలో రూరల్ ఎస్ఐ ఈమంది శ్రీనివాస్‌రావు, హెచ్ సి మెరుగు అప్పారావు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసిపి నాయకుల పూజలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 28 (వార్త): స్థానిక గిలాయివేది వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ నాయకులు శనివారం పూజలు నిర్వహించారు. ఇటీవలి తిరుమలలో లడ్డు వివాదం నేపథ్యంలో పార్టీ ఆదేశాల మేరకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, ఉప్పాడ చిన్నబాబు రెడ్డి, యాదవ రెడ్డి, బచ్చు జగన్, రాంజ సత్యరాజ్ యాదవ్, ధర్మ తేజ, పిలక విజయభాస్కర్ రెడ్డి, బుడ్డు, పాతిర్ల రాజశేఖర్ రెడ్డి, బదకల మోహన్ దాస్, పరపటి కోటిరెడ్డి, సల్ల దేవరాజు, ఆసి శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, త్రినాధ్ రెడ్డి, భారతి దివ్య, శివాజీ, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 28 (వార్త ): మండలంలో మరువాడ పంచాయతీ చిన్న మరువాడలో రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు విద్యుత్ శాఖ అధికారులు



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం పంచాయతీ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ఆద్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది కొత్త ట్రాన్స్ఫుర్మర్ అమర్చారు. గ్రామంలో గతకొద్ది కాలంగా ట్రాన్స్ఫుర్మర్ లేకపోవడంతోపాటు లో ఓల్టేజితో, విద్యుత్ సరఫరాతో ఇబ్బందులు పడుతుండడంతో సర్పంచ్ ప్రతినిధి దాసురాజు ఇటీవల మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఆయన విద్యుత్ శాఖ ఏఈ శివకుమార్‌కు ఆదేశాలు ఇవ్వడం తో చర్యలు చేపట్టారు. సమస్య పరిష్కారంపై పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేరుగు నూకయ్య, వార్డ్ మెంబర్ గంట.భీమారావు, గ్రామ పెద్దలు, యువకలు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లేడు ద్రావణంతో రైతులకు ఉపయోగం




కంచిలి, సెప్టెంబర్ 28 (వార్త ): సోంపేట డివిజన్ కంచిలి మండలం అంపూరం యూనిట్లో గల పెద్దపాత్రపడ గ్రామంలో జిల్లేడు ద్రావణం గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. అడిషనల్ డీపీఎం ధనుంజయ మాట్లాడుతూ జిల్లేడు ద్రావణం వలన కూరగాయలలో వచ్చే ఎరుపు తెగులు, పోటాస్ లోపం, రసం పీల్చు పురుగులు, తెగుళ్ల నివారణ జరుగుతుందన్నారు. అదే విధముగా తయారీ విధానం కూడా డెమో రూపంలో 200 లీటర్ల నీటిలో 20 కేజీల జిల్లేడు ఆకులు గుండగా చేసి 10 లీటర్ల దేశీయ ఆవు మూత్రం వేసి మూడు రోజులు ఉదయం, సాయంత్రం సవ్య దిశలో కలుపుతూ ఉండాలన్నారు. నాలుగవ రోజు నుంచి ఏడు రోజుల లోపల పూర్తిగా వాడేయాలని రైతులకు చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ బాబాజీ, ఎంఏ శివానంద, ఎల్ టు కామరాజు పాల్గొన్నారు.

# భగవంతునిపైనే రాజకీయం చేయడం తగదు

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెలియాపుట్టి, సెప్టెంబర్ 28 (వార్త): భగవంతునిపై రాజకీయం చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఇటీవల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో వివాద వ్యవహారానికి సంబంధించి శనివారం నాడు మెలియాపుట్టి మండల కేంద్రంలో గల వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజ చేపట్టారు. లడ్డు తయారీ వ్యవహార విషయమై అనేక విషయాలను మాట్లాడుతునే ముఖ్యమంత్రి చంద్రబాబును నాయుడు పై విమర్శలు గుప్పించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తో పాటు మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, వైయస్ఆర్సీపీ నాయకులు పల్లి యోగి, లింగాల సంజీవరావు మాస్టారు, పోలాకి



జైముని రావు, అలికాన మాధవరావు, భాస్కర్ దాస్, ఋషి, తేజరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లెనలో మన ఇళ్లు మన గౌరవం



బూర్జ, సెప్టెంబరు 28 (వార్త): మండలంలోని అల్లెన గ్రామంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు అల్లెన గ్రామ సచివాలయంలో శనివారం "మన ఇల్లు మన గౌరవం" కార్యక్రమాన్ని టీడీపీ నేతల ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2014 2019 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ మంజూరు చేసినటువంటి గృహాలకు పెండింగ్లో ఉన్న బిల్లులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం, 2019 తరువాత జగన్మోహన్ రెడ్డి హయాంలో కట్టిన ఇళ్లకు బిల్లులు మంజూరు చేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వావిలిపల్లి రాంజీ, మండల తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు వారాడ రాంబాబు, మాజీ సొసైటీ డైరెక్టర్ టంకాల గోవిందరావు, హౌసింగ్ అధికారులు, హౌసింగ్ లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒడ్డుకు చేరిన
# అప్పన్న మృతదేహం

సోంపేట, సెప్టెంబర్ 28 (వార్త): బారువ, కొత్తూరు సముద్ర తీరంలో ఈనెల 25న తెప్పబోల్తా పడిన సంఘటనలో గల్లంతైన మత్స్యకారుడు రట్టి అప్పన్న (47) మృతదేహం శనివారం ఉదయం కవిటి మండలం కళింగపట్నం ఒంటూరు తీర గ్రామాల మధ్య ఒడ్డుకు చేరింది. బారువ మెరైన్ సీఐ రమేష్ కుమార్, బారువ ఎస్సై చంద్ర శేఖర్‌లు తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. బారువ ప్రభుత్వ వైద్యులను తీసుకొని సంఘటన స్థలానికి వెళ్లి కుటుంబ సభ్యులు సమక్షంలో అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. సోంపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, టిడిపి, నాయకులు మద్దు కుమార్, వాసుపల్లి అశోక్, మత్స్యకార నాయకులు అమర లోకనాధంల సమక్షంలో అంత్యక్రియలు పూర్తి చేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని టిడిపి నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ప్రతికూల వాతా వరణంలో వేటకు వెళ్లొద్దని పోలీసులు ఈ సందర్భంగా మత్స్యకారులను కోరారు.









జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం



## రుషింగిలో 15 మద్యం సీసాలు

వంగర, సెప్టెంబరు 28 (వార్త): మండలంలోని రుషింగి గ్రామంలో ఒక వ్యక్తి అక్రమంగా మద్యం బాటిల్స్ అమ్ముతున్నట్లు తెలిసిన సమాచారం మేరకు శనివారం 15 మద్యం సీసాలను పట్టుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరుగుతుందని ఎస్సై షేక్ శంకర్ తెలిపారు.



## కృత్యాధార బోధన పద్ధతులతో
# ఉపాధ్యాయులకు శిక్షణ



శ్రీకాకుళం, సెప్టెంబర్ 28 (వార్త): యూత్ క్లబ్ బెజ్జిపురం" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు ( ఐఎల్ పి) బెంగుళూరు వారి సహకారంతో నిర్వహిస్తున్న స్కూల్ రెడీనెస్, బాలవికాస్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం శ్రీకాకుళం జిల్లా కార్యాలయం వద్ద గార, శ్రీకాకుళం రూరల్, ఎచ్చర్ల మండలాలలో 1, 2 తరగతులకు బోధిస్తున్న 45 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు కృత్యాధార బోధన పద్ధతులు, ఆట, పాటలతో, అభినయ గేయాలతో రెండు రోజులపాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శోధన సంస్థ చీపురుపల్లి వారు రిసోర్స్ పర్సన్గా వచ్చి ప్రాథమిక ఉపాధ్యా యులకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ కోశాధికారి జి.అప్పలనాయుడు ప్రాజెక్టు వివరాలను తెలియజేసారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కృత్యాధర బోధన, అభినయ గేయాల బోధన చేయడం వలన విద్యార్థులు బాగా అభ్యసించగలరని చెప్పారు. విద్యా వ్యవస్థ విద్యార్థి కేంద్రీకృతం గా ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ లక్ష్యం కోసమే యూత్ క్లబ్ పనిచేస్తుందని సంస్థ సెక్రటరీ ఐ.అప్పారావు వివరించారు. విద్యార్థులు నమోదు పెంచడం లోనే పాఠశాల భవిష్యత్తు పై ఆధారపడి వుందని, ప్రతి పాఠశాలలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, పిల్లలు ఎదుగుదలకు మనమంతా కృషి చేయాలని, పిల్లలతో పాటుగా ఉపాధ్యాయులు కూడా ఆడుతూ, పాడుతూ పాఠాలు చెప్పాలన్నారు. ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ పి.మాధవి, ప్రాజెక్ట్ చేస్తున్న కార్యక్రమాలు ప్రాజెక్ట్ అభివృద్ధి పథంలో పిల్లలతో చేస్తున్న అన్ని కార్యక్రమాలు గురించి వివరించారు. కమ్యూనిటీ ఆర్గనైజర్స్ వై.శంకరరావు, జి.హేమసుందర్, పి.ఉమ మహేశ్వరరావు, యు.మెహెర్ వాణి, బి.సంతోషి, పి.అప్పలనాయుడు, డి.రాణి, వాలంటీర్ సాయి కుమారి, సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలి



కొత్తూరు, సెప్టెంబరు 28 (వార్త): జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆదేశాల మేరకు కొత్తూరు మండలం ఓంద్రుజోల గ్రామ పంచాయతీలో శనివారం మండల అధికారి ఎంపీడీవో పావని, హౌసింగ్ ఏఈ గణేష్లు పర్యటించారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరిలోగా ఇళ్లను పూర్తి చేయాలని చెప్పారు. బ్యాంకు ద్వారా డ్వాక్రా లోన్ 35 వేల రూపాయలు ఇప్పిస్తామని తెలియపరిచారు. ఒకవేళ ఆ ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయకపోతే రద్దవుతాయని స్పష్టంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధవరపు ఈశ్వరి, సర్పంచ్ ప్రతినిధి నాగేంద్ర, కూటమి నాయకులు బామిడి సుందరి నారాయణరావు, పంచాయతీ సెక్రెటరీ ఢిల్లేశ్వర్ రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసాద్ బాబు, డిజిటల్ అసిస్టెంట్ మణికంఠ, వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మజ, ఉమెన్ పోలీస్ రోజా, డ్వాక్రా సంఘాల విలేజ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సుమ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారిని శిక్షించండి

కంచిలి, సెప్టెంబర్ 28 (వార్త): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ స్థాయి నాయకులు స్థానిక దేవాలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అపవిత్రం అయిందని ఆరోప ప్రత్యరోపణల నేపథ్యంలో వారం రోజులుగా రాష్ట్రంలో వాతావరణం వేడెక్కింది. మతాన్ని అడ్డంగా పెట్టుకుని, రాజకీయ లబ్ధి కోసం ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతకు భంగం కలిగేలా హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ మాజీ, ముఖ్యమంత్రి ఈ కార్యక్ర మానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం ఉదయం నుంచే మండలాల వారీగా ఒక చోటకి చేరి ఈ ప్రత్యేక పూజలను నిర్వహించారు. కంచిలి మండల కేంద్రంలోని కంచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో వెంకటేశ్వర స్వామి, కంచమ్మ తల్లి దేవాలయాలలో వైయస్ఆర్సీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. "తిరుపతి లడ్డు వివాదం"పై కొనసాగుతున్న దుష్ప్రచారం వెనుక ఎవురు ఉన్నారో వారిని ఆ స్వామి వారు శిక్షించాలని దేవునికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవదాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాలిన కామాక్షి, నర్తు శివాజీ, లడ్డు కేశవ పాత్రో, దుర్గాసి ధర్మారావు, కొనపల సురేష్, యారడి ఆనందరావు, డొక్కరి బలరాం, గణప సింహాచలం, ఐదం జయరాం, పైల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



## మన ఇల్లు మన గౌరవం



కంచిలి సెప్టెంబర్ 28 (వార్త) : కంచిలి మండలంలోని "మన ఇల్లు మన గౌరవ "కార్యక్రమం కేసరిపడ సచివాలయం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య స్థానిక ఎంపీడీవో నీరజ, బుడ్డెపు కామేష్ రెడ్డి, సెక్రటరీ జయలక్ష్మి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జగదీష్ సచివాలయ సిబ్బంది, సర్పంచ్లు ప్రతినిధి యుగంధర్, జయరామ్ రంగాల శ్రీనివాసరావు కుసరాజు ప్రకాష్ లు హాజరై లబ్ధిదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వంలో ఏర్పడినటువంటి ఇబ్బందులను అధిగమించి కూటమి ప్రభుత్వం మీ అందరికీ సకాలంలో బిల్లులను చెల్లించి ఇంటి నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసిందని లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. వచ్చే ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా మీరంతా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఉద్దేశించి చెప్పారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి

శ్రీకాకుళం, సెప్టెంబర్ 28 (వార్త): నవయుగ కవి చక్రవర్తి, మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు శ్రీకాకుళంలో శనివారం ఘనంగా జరిగాయి. శ్రీకాకుళంలోని పొన్నాడ వంతెన వద్ద గల మహాత్మా జ్యోతిరావ్ పూలే పార్క్లో గల గుర్రం జార్షువా విగ్రహం వద్ద దళిత సంఘాల జెఏసి నాయకులు కళ్లేపల్లి రామ్ గోపాల్, డా కంఠ వేణు, తైక్వాండో శ్రీనులు పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా గొప్పతనాన్ని వారంతా గుర్తు చేసుకున్నారు. అనంతరం దళిత సంఘాల జెఏసి నేతలు కళ్లేపల్లి రామ్ గోపాల్, డా కంఠ వేణు, తైక్వాండో శ్రీనులు మాట్లాడుతూ కులవివక్షతకు వ్యతిరేకంగా, కలమే ఒక ఆయుధంగా తన కవిత్వంతో స్ఫూర్తిని అందించిన వ్యక్తి, మహాకవి గుర్రం జాషువా అని వారు కొనియాడారు. అటు జాతీయోద్యమంలో గాని, సామ్యవాద ఉద్యమంలోగాని ఆయన సమాంతరంగా యుద్ధం చేసి తన కలమే ఆయుధంగా ప్రజలలో స్ఫూర్తిని రగిలించారన్నారు. కుల వివక్షత పై ఆయన చేసిన పోరాటం భవిష్యత్తు తరాలకు కూడా దారి చూపే విధంగా, మార్గదర్శకంగా నిలిచారన్నారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాల వారికి, మహిళలకు సమానత్వం కోసం కృషి చేసిన వ్యక్తి గుర్రం జాషువా అని కొనియాడారు. ఎక్కడైతే అవమానాలు పొందారో అక్కడే సత్కారాలు పొందిన మహా కవి గుర్రం జాషువా అని అన్నారు. నేటి తరం వాళ్ళు ఆ మహాకవి రచనల కోసం తెలుసుకుని అంతరాలు లేని సమాజం స్థాపనలో భాగస్వామ్యులు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జెఏసి నేతలు సింకు రమణ, ఆరిబారిక రాజు, నేతల అప్పారావు, పురుషోత్తం రాంబాబు, అబ్బాస్, పెయ్యల చంటి, తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 28 (వార్త): ఇంటర్మీడియట్ దశ నుంచే ఉన్నత లక్ష్యాలు విద్యార్థులు నిర్ధేశించుకుని మంచి ఫలితాలు సాధించాలని జిల్లావృత్తి విద్యా శాఖ అధికారి (డివిఈవో) ఎస్.తవిటి నాయుడు విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల రికార్డులను తనిఖీ చేసిన అనంతరం విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. ప్రణాళిక బద్ధంగా సాధన చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని తెలిపారు. స్వర్ణాంధ్ర నలభై ఏడు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ వి.శంకర్రావు సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం


## స్వర్ణ భారతి ప్లే స్కూల్లో ఎల్లో డే వేడుకలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 28 (వార్త): స్థానిక స్వర్ణ భారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్లే స్కూల్లో ఎల్లో డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల మానసిక పరిపక్వతకు రంగులు గుర్తించడంలో ఇటువంటి కార్యక్రమం దోహద పడుతుందని విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసి దాస్ రెడ్డి చెప్పారు. విద్యార్థులంతా పసుపు దుస్తులతో కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్లే స్కూల్ ఇన్చార్జి గుణవతి తదితరులు పాల్గొన్నారు.



# వనిత మండలం వంతెన
# త్వరలోనే పూర్తి చేస్తాం

### గత ప్రభుత్వం వంతెన నిర్మాణంలో విఫలమైంది
### నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలసి వనిత మండలంలో పర్యటించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 28 (వార్త): వంశధార నదీ తీర ప్రాంతీయుల దశాబ్దాలుగా నరసన్నపేట - శ్రీకాకుళం నియోజక వర్గాలను కలుపుతూ వంశధార నదిపై వంతెన నిర్మాణం నిరీక్షణగానే మిగిలిపోయిందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. పోలాకి మండలంలోని మబగాం వనిత మండలం వద్ద వంతెన నిర్మాణాన్ని శనివారం నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలసి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది గ్రామాలకు ఎంతో ఉపయోగమైన గార-వనిత మండలం వంతెన పనులు ఐదేళ్లుగా నిలిచిపోయాయని తెలిపారు. ఈ వంతెనను గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు. పనుల విషయాన్ని పూర్తిగా మరిచిందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పోలాకి మండలంలోని వనితమండలం గ్రామం వద్ద వంశధార నదిపై వంతెన నిర్మాణానికి 2018లో టీడీపీ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన జరిగిందన్నారు. రూ.72 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించారని చెప్పారు. నదిలో 17 సిమెంట్ స్తంభాలు, నదికి ఇరువైపులా రెండు ఎబెట్మెంట్లు నిర్మించారని, కొద్దిగా స్లాబ్ పనులు కూడా చేశారని వివరించారు. ఏడాదిలో సుమారు 75 శాతం వరకు పనులు పూర్తయ్యాయని, అయితే, 2019లో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం మిగిలిన పనులను పూర్తి చేయడంలో విఫలమైందన్నారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో పనులను ఆపేశాడని ప్రజలకు వివరించారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, ముఖ్యంగా వంతెన పూర్తయితే సముద్ర తీర మండలాలు సంతబొ



మ్మాళి, పోలాకి, గార, శ్రీకాకుళం, ఎచ్చెర్ల మొదలైన ప్రాంతాలకు చెందిన వందలాది గ్రామాల వారికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల వారు జాతీయ రహదారి పైకి వెళ్లకుండా ఈ వంతెన మీదుగా ఇటు శ్రీకాకుళం, శ్రీకూర్మం, కళింగపట్నం, శాలిహుండాంతో పాటు అటువైపు నరసన్నపేట, శ్రీముఖలింగం, టెక్కలి, రాయవలస మొదలైన ప్రాంతా లకు వెళ్లేందుకు దగ్గరగా ఉంటుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కూట మి ప్రభుత్వం వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తుందని తెలిపారు. ఈయనతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంజూరైన ఇళ్లను పూర్తిచేయాలి

మెళియాపుట్టి, సెప్టెంబరు 28 (వార్త): మంజూరైన ఇళ్ల నిర్మాణ ప్రక్రియను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తిచేయాలని మండల ప్రత్యేకధికారి లింగాల వెంకట మధుబాబు అన్నారు. జిల్లా కలెక్టరు వారి ఆదేశాల మేరకు మెలియాపుట్టి మండల కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరులోగా ఇళ్లను పూర్తి చేయాలని చెప్పారు. అవసరమైన వారికి బ్యాంకుల ద్వారా లోన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. సంబంధిత లబ్ధిదారులు ఆ ఇల్లు నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయలేక పోతే అవి రద్దవుతాయని ఆనేక అంశాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకా ధికారి వెంకట మధుబాబు, తహశీల్దార్ హనుమంతరావు, ఎంపీడీవో చంద్రకుమారి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది, లబ్ధిదారులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్‌లో వ్యాసరచన పోటీలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 28 (వార్త): శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర 2047 "మీ విజన్ మా మిషన్" కలిసికట్టుగా ఆంధ్రప్రదేశ్ ను పునర్మిద్దాం అనే కార్యక్రమంలో భాగంగా వ్యాస రచన పోటీలు, ఉపన్యాసల పోటీలు, డిబేట్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలో స్కూల్ విధ్యార్థిని, విధ్యార్థులు పాల్గొన్నారు. డిబేట్‌లో భువనేశ్వరి (6), రవీంద్రరౌళో (6), రక్షిత్(7), యల్.వరుణ్ (7), సితల్ పాణిగ్రహి (8), ప్రిన్స్ (8), జి.హారిక (9), మోహన్ ప్రియ (9), వ్యాసరచన పోటీలలో డి.తేజేస్ (10), బి.దీక్షిత (10), మోహన్ ప్రియ(9), అసుతొష్త్రిపాఠి (9), బి.చరిశ్మా (8), ప్రిన్స్ (8), డి.రక్షిత (7), యల్.వరుణ్ (7), పి. దివ్య (6), పృధ్వి (6) నిలిచారు. విజేతలకు స్కూల్ చైర్మన్ డి.కృష్ణ మూర్తి రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సి.పూరి, ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, సునీత, పద్మజ, శ్రీధర్, రవి, శాంతి మహాపత్రో పాల్గొన్నారు.

# నేడు జగదల్‌పూర్‌లో ఛత్తీస్‌గడ్
# తెలుగు మహా సంఘం సమావేశం



సోంపేట, సెప్టెంబర్ 28 (వార్త): ఛత్తీస్ఘడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా జగదల్ పూర్ సిటీలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రస్థాయి తెలుగు మహా సంఘం సమావేశం ఈనెల 29న ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం కార్యదర్శి బైపల్లి తులసిరావు శనివారం రాత్రి తెలియజేశారు. ఉదయం 10:30కు జరిగే ఈ సమావేశంలో ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల నుంచి తెలుగు సంఘాల ప్రతినిధుల ఒదరూ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బస్తర్ జిల్లా ఆంధ్రా సంఘం, జగదల్ పూర్, అచ్యుతానంద సేవా సమితి, ఆంధ్ర అసోసియేషన్ రాయపూర్, ఆంధ్ర సమాజ్ బిలాస్పూర్, తెలుగు వెల్ఫేర్ అసోసియేషన్ రాయపూర్, ప్రవాసాంధ్ర ప్రజానాట్యమండలి, భిలాయ్, తెలుగు సమాజ్, భిలాయ్, తెలుగు సమాజం బిలాస్పూర్, ఆంధ్ర బ్రాహ్మణ సమాజం రాయపూర్, ప్రవాసాంధ్ర తెలుగు సంఘం రాయపూర్, అభ్యుదయ ఆంధ్ర హైస్కూల్ పురేనా, తెలుగు సేవా సంఘం రాయపూర్, ఛత్తీస్గడ్ శిష్టికరణం సంఘం కోర్బా, తెలుగు సమితి ఆంధ్ర బ్రాహ్మణ సమాజం, తదితర సంఘాలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ మేరకు ఈ సంఘాల ప్రతినిధులు భిలాయ్, రాయపూర్, బిలాస్ పూర్, తదితర ప్రాంతాలు నుంచి బయలుదేరినట్లు ఆయన వివరించారు.

## ఇరిగేషన్ శాఖ ఏఈగా శ్రీనివాసరావు



**మందస, సెప్టెంబరు 28 (వార్త):** మందస మండలంలోని ఇరిగేషన్ శాఖ హరిపురం సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా ఎస్.వెంకట శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడే పని చేసిన ఆయన బదిలీపై పలాస వెళ్లిపోయారు. అనంతరం ఇన్చార్జిలతో ఇరిగేషన్ శాఖ కాలం వెళ్లదీసింది. ఆ సమయంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇన్చార్జి ఏఈలు అందుబాటులో లేకపోవడం.. జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో పలు సమస్యలు ఏర్పడ్డాయి. మందసకు మళ్లీ రెగ్యులర్ ఏఈ రావడంతో నీటి పారుదల శాఖ(జలవనరుల శాఖ) పరిధిలో సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

# పలువురికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి పరామర్శ

సోంపేట, సెప్టెంబరు 28 (వార్త): ఇటీవల ఆరోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది, ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ న్యాయవాది సీర నాగభూషణ్‌రావుని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోంపేటలో నాగభూషణ్ ఇంటికి వెళ్లి పరామర్శించి, ధైర్యం చెప్పారు. అంతకుముందు కవిటి మండలం బి.గోనగపుట్టుగ పంచాయతీ సర్పంచ్ బద్రి ప్రకాష్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన వైసీపీ నాయకులతో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



పరామర్శించిన వారిలో మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, కంచిలి ఎంపీపీ దేవదాస్ రెడ్డి, కమిటీ ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,వైస్ ఎంపీపీ పూడి నేతాజీ. పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, పలాస వైసిపి అధ్యక్షులు పైల చిట్టి, ఎంపీటీసీ బమ్మిడి దుర్యోధన, మాజీ ఎంపీపీ బత్తిన హమేశ్వరరావు, వైసీపీ నాయకులు చింతాడ గణపతి, సిస్ట్ గోపి, బల్ల శ్రీనివాస్, అగ్గున సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

## పారాలీగల్ వాలంటీరు పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**నరసన్నపేట, సెప్టెంబరు 28 (వార్త):** సివిల్ కోర్టు పరిధిలో పారాలీగల్ వాలంటీర్లుగా పనిచేయడానికి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు సివిల్ జడ్జి హరిప్రియ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసన్నపేట, పోలాకి మండలాల పరిధిలో పనిచేయడానికి వీలుగా దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. టెన్త్ ఉత్తీర్ణులై ఉండాలని, ఎంపికైన వారికి ఎటువంటి పారితోషికం ఉండదని స్పష్టం చేశారు. ఆసక్తి గల వారు అక్టోబర్ 8 లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413